## ఫిరాయింపులపై సుప్రీం తీర్పును

# స్వాగతిస్తున్నాం

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి



- సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం.. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- మూడు నెలల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ తేల్చాలన్న సర్వోన్నత న్యాయస్థానం తీర్పుపట్ల హర్షం..
- ధర్మం గెలుస్తుందన్న నమ్మకం ఉందన్న ఎంపీ
- మా పార్టీ అధినేత ఆదేశిస్తే ఆ పది సెగ్మెంట్లలో పోటీకి రెడీ అవుతాం..
- ఎక్కువకాలం పెండింగ్ సరికాదన్న సుప్రీం వ్యాఖ్యలపై ఎంపీ వద్దిరాజు హర్షం



10 సెగ్మెంట్లలో పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి గురువారం భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ధర్మం గెలిచిందని బీఆర్ఎస్ ఎంపీ(రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పుతో సత్యం, ధర్మం గెలిచిందని ఎంపీ కితాబిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని వద్దిరాజు అన్నారు. ఫిరాయింపుల కేసులో సుప్రీం తీర్పు అనంతరం ఎంపీ వద్దిరాజు ఢిల్లీ నుండి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధిం చిన వివరాలు ఇలా ఉన్నాయి... పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతిం చారు. సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక మైనదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు. ఒకపార్టీ బీ-ఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ, త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించ దగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

### పూర్తి వివరాలిలా ఉన్నాయి...

గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు చెప్పింది. కొంత కాలంగా సుప్రీం తీర్పుకోసం ఎదురుచూస్తున్న బీఆర్ఎస్‌కు సుప్రీం తీర్ప ఆనందం వ్యక్తం చేస్తోంది. మూడు నెలల్లోగా స్పీకర్ తేల్చాలని సూచించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన దానం నాగేందర్ (ఖైరతాబాద్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సు వాడ), తెల్లంవెంకట్రావు(భద్రాచలం), గూడెం మహీపాల్ రెడ్డి(పటాన్చెరు), అరికపూడి గాంధీ(శేరిలింగంపల్లి), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), సంజయ్ (జగిత్యాల), కాలె యాదయ్య(చేవెళ్ల), ప్రకాశ్ గౌడ్(రాజేంద్రనగర్), కడియం శ్రీహరి(స్టేషన్ ఘన్పూర్ ) కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీళ్ల పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్రెడ్డి, కేపీ వివేకానంద, జగదీష్రెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఇవాళ తుది తీర్పును వెలువరించింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత తేల్చాలని అసెంబ్లీ స్పీకర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

### 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్'..సుప్రీం కామెంట్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అనర్హతపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అనే సూత్రం వర్తించకూడదనే ఫన్నీ కామెంట్ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై న్యాయస్థానమే - అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పార్టీలు 5 మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంటే చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కూడా డిస్మిస్ చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశాకే స్పీకర్ నోటీసులు ఇచ్చారని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ కామెంట్ చేశారు. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను పెండింగ్లో ఉంచడం కాదని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అగ్రనాయకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని ప్రకటన విడుదల చేశారు. ఆ పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నట్టు కేటీఆర్ తెలిపారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందనీ, సుప్రీం తీర్పుతో న్యాయం గెలిచిందని కేటీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తోంది. మరో పక్క కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు ఈ విషయంపై ఇంకా స్పందించాల్సి ఉంది.